శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న వేమిరెడ్డి,నల్లపరెడ్డి



**బుచ్చి నవంబర్ 8 ప్రభాతవార్త** వైసిపి జిల్లా అధ్యక్షులు రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డితో కలిసి బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఆలయంలో వారి గోత్రనామాలతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అతిధులను సత్కరించి వారికి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమీటి సభ్యులు ఎంపి,ఎమ్మెల్యేలతో ఆలయం గురించి వివరించారు.ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి 10 లక్షలు ఆలయ అభివృద్ధికి ఇస్తున్నట్లు ప్రకటించారు.

ఈకార్యక్రమంలో విజయాడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, జొన్నవాడ దేవస్ధానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, సచివాలయాల టౌన్ కన్వీనర్ మోర్ల మురళీ, బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, కౌన్సిలర్లు కంతా అనంతమ్మ,చీర్ల ప్రసాద్‌యాదవ్, మండల పార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి, ఆలయ కమీటి గౌరవాద్యక్షులు బాలు సుబ్బారావు, టంగుటూరు మల్లికార్జునరెడ్డి, ఇన్నమూరి కృష్ణయ్య, ఆలయ కమీటి అధ్యక్షులు కేతిరాజు కేశవయ్య, ప్రధానకార్యదర్శి దర్శిబాలు,ఉపాధ్యాక్షులు అందె చిన్నబ్బయ్య,కొనిపాటి.కోటేశ్వరరావు, మాటేటి రత్నప్రసాద్, కోకిలా హరిరెడ్డి, రామిశెట్టి కల్యాణ్, బిట్రా కిషోర్, కాసా శ్రీనివాసులు, గుబ్బా సూర్యనారాయణ, పడవల అంజయ్య, కుడుముల .విజయకృష్ణా, తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమీటి వారు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి,ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## ఈనెల 17న బీసీ నేతల రౌండ్ టేబుల్ సమావేశం

**నెల్లూరు నవంబర్ 8, ప్రభాతవార్త–వైద్యం** వైసీపీ ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డి బీసీలకు చేసిన నమ్మక ద్రోహం చేశాడని, దానిపై ఐక్య పోరాటం పేరులో ఈనెల 17న తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం ఆధ్వర్యంలో నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని బీసీ నేతలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నటు టీడీపీ జాతీయ అధ్యక్షుడు బీద రవిచంద్ర పేర్కొన్నారు. బుధవారం నగరంలోని మాగుంటలేఅవుట్‌లో రవిచంద్ర నివాసంలో ఈ సమావేశం నిర్వహణ, సంబంధిత ఏర్పాట్ల గురించి స్ధానిక నేతలతో ఆయన సమావేశం అయ్యారు.

బీసీ సోదరులకు జరుగుతున్న అన్యాయం, ప్రభుత్వ నిర్లక్ష్యం, కక్ష సాధింపుల పట్ల బీసీల్లో చైతన్యం నింపేందుకు నిర్వహించిన తలపెట్టిన ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైద్య విభాగ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జెడ్ శివప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెంచలబాబుయాదవ్, రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, ముదిరాజ్ సాధికార జిల్లా అధ్యక్షుడు పిఎల్ రావు, మాజీ ఆప్కాబ్ చైర్మన్ కొండూరు పాల్‌శెట్టి, అన్నం దయాకర్‌గౌడ్, శ్రీపతిబాబు, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కండలేరులో 11.297 టీయంసీల నీటి నిల్వ



**కండలేరుడ్యాం(రాపూరు),నవంబరు8ప్రభాతవార్త** రాపూరు మండలంలోని కండలేరు జళాశయంలో బుదవారం ఉదయం నాటికి 11.297 టీయంసీల నీటి నిల్వ వున్నట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇందులో జళాశయం డెడ్ స్టోరేజ్ 8.5 టీయంసీలు. జళాశయం నుండి అవుట్ ఫ్లోగా హెడ్ రెగ్యులేటర్ ద్వారా సత్యసాయి గంగ కాలువలోకి 50 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్ ద్వారా 10 క్యూసెక్కుల నీరు జళాశయం నుండి బయటకు వెల్తున్నట్లు చెప్పారు.

## కావలి పట్టణంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం




**కావలి, నవంబరు 8 ప్రభాతవార్త** విశాఖ ఉక్కు పరిరక్షణ, కడప ఉక్కు నిర్మాణం కోసం రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన విద్యాసంస్థల బంద్ కావలి పట్టణంలో బుధవారం విజయవంతమైంది. ముందుగానే కావలి పట్టణంలోని కేజి టు పీజీ వరకు ప్రైవేట్ విద్యాసంస్థలు సెలవు ప్రకటించాయి. ప్రభుత్వ విద్యాసంస్థలను ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్,ఎఐవైఎఫ్, పిడిఎస్‌యు విద్యార్థి, యువజన సంఘాల నాయకులు వెళ్లి బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. వారు బంద్‌కు సహకరించారు. అనంతరం విద్యార్థులు ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌కు చేరుకొని అక్కడి నుండి ప్రదర్శనగా కోర్టు సెంటర్‌కు వెళ్లి తిరిగి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్,ఎఐవైఎఫ్, పిడిఎస్‌యు విద్యార్థి, యువజన సంఘాల నాయకులు వై.ఉదయ్‌కుమార్, డి.సూర్యప్రకాష్, సునీల్, సాయి, దినేష్, పెంచల నరసింహంలు మాట్లాడారు. విశాఖ ఉక్కు కర్మాగారం ఆంధ్ర ప్రజల హక్కు అన్నారు. 32 మంది విద్యార్థులు, యువకుల ప్రాణత్యాగం, నాటి వామపక్ష పార్టీల ఎమ్మెల్యేలు, ఎంపిలు తమ పదవులకు రాజీనామా చేయడం వల్ల విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.కేంద్ర ప్రభుత్వం 5 వేల కోట్ల రూపాయలతో నిర్మించిన ప్లాంట్‌కు 20 వేల ఎకరాల భూములను 12 గ్రామాల ప్రజలు తక్కువ ధరకు ఇచ్చారన్నారు. నేడు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ మూడున్నర లక్షల కోట్ల రూపాయల విలువ కలిగి వుందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకుందన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి కల్పిస్తూ ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయలు పన్నులు కడుతున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్‌పరం చేయడం దుర్మార్గమన్నారు. కడపలో ఉక్కు పరిశ్రమ నిర్మిస్తామని శంఖుస్థాపన చేసి నేటికీ పనులు ప్రారంభించలేదన్నారు. కడపలో స్టీల్ ప్లాంట్ వస్తే వేలాది మందికి ఉపాధి కలుగుతుందన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ చేస్తే భవిష్యత్‌లో యువకులు ఉపాధి కోల్పోతారన్నారు. ప్రజల ఆస్తి అయిన స్టీల్ ప్లాంట్‌ని బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసే ఆలోచనను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 25 మంది ఎంపిలను గెలిపిస్తే కేంద్రం మెడలు వంచుతానన్న జగన్మోహన్‌రెడ్డి నేడు కేంద్రం ముందు మోకరిల్లుతూ ఉక్కు రక్షణ కోసం పనిచేయడం లేదని ఆరోపించారు. ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం, జనసేన పార్టీలు సైతం విశాఖ ఉక్కు రక్షణ, అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో ఉక్కు నిర్మాణం కోసం ఏ మాత్రం కృషి చేయడం లేదన్నారు. ఈ మూడు పార్టీలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాకేష్, అభి, వర్షత్, సాయి, అభిరామ్, లోకేష్, రానా, ఎఐవైఎఫ్ నాయకులు భానుప్రకాష్, హర్ష, సుమంత్, పీటర్, వంశీ, డివైఎఫ్ఐ నాయకులు పి.కోటేశ్వరరావు, వై.కృష్ణమోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి ఇంట్లోకి దూసుకెల్లిన కారు

**వేపినాపి(రాపూరు),నవంబరు8ప్రభాతవార్త** రాపూరు మండలంలోని వేపినాపి గ్రామం వద్ద రాపూరు..నెల్లూరు రోడ్డులో బుదవారం వేగంగా వచ్చినకారు ఆదుపుతప్పి రోడ్డు పక్కన వున్న ఇంటిలోకి దూసుకెల్లింది. రాపూరు నుండి నెల్లూరు వెల్తున్న కారు వేపినాపిస్టేజి వద్ద ఒక్కసారిగా ఆదుపుతప్పి రోడ్డు పక్కనే వున్న ఇంటిలోకి దూసుకెల్లింది. ఈ ప్రమాదంలో కారులో వున్నఒక వ్యక్తికి, డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం రాపూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం సమయంలో ఇంటిలోని వారు బయట వుండటంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఇంటి బయట వున్న ప్రహరిగోడ, గేటు దెబ్బతినగా ప్రమాదంలో కారు ముందు బాగం నుజ్జు,నుజ్జు అయింది.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా జగనన్నకు చెబుదాం



**కందుకూరు,నవంబరు8ప్రభాతవార్త** అర్జీదారులు సంతృప్తి చెందేలా క్షేత్రస్ధాయిలో సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా మండల స్ధాయిలో జగనన్నకు చెపుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్ తెలిపారు. బుదవారం కందుకూరు సబ్ కలెక్టర్ కార్యలయంలో జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్,జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్,సబ్ కలెక్టర్ శోభికతో కలసి జగనన్నకు చెపుదాం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అర్జీలను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట వ్యాప్తంగా మే నెల 9వ తేది నుండి రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెపుదాం కార్యక్రమం ప్రారంబించడం జరిగిందన్నారు. గ్రామ స్ధాయిలో ప్రజల సమస్యలు పరిష్కరించాలనే లక్ష్యంగా మండల కేంద్రాలలో ముందుగానే షెడ్యుల్ ప్రకటించి ప్రతి బుదవారం, శుక్రవారం జగనన్నకు చెపుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా కేంద్రాలకు రాలేని గ్రామాల ప్రజల సమస్యలు తెలుసుకోని అక్కడికక్కడే వాటిని పరిష్కరించడం చేసేందుకు జగనన్నకు చెపుదాం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమస్యను పరిష్కరించిన తరువాత ముఖ్యమంత్రి కార్యలయం వారు కూడా అర్జీదారునికి ఫోన్ చేసి సమస్య పరిష్కారం పట్ల అర్జీదారుడు సంతృప్తి చెందాడో లేదో తెలుసుకుంటున్నారన్నారు. కందుకూరులో నిర్వహించిన జగనన్నకు చెపుదాం కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందన్నారు. రెవెన్యూ, సర్వే, వారసత్వం,భూముల మ్యుటేషన్‌లు, మున్సిపాలిటీ లో మౌళి వసతుల కల్పన మొదలైన సమస్యలపై 120 అర్జీలు రావడం జరిగిందన్నారు. నిర్ణీత గడువులోగా ఈ అర్జీలు పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఇఓ చిరంజీవి, డిఆర్‌డిఎ పిడి సాంబశివా రెడ్డి, జిల్లా రిజిస్టార్ బాలంజనేయులు, జిల్లా సర్వే అధికారి హనుమాన్ ప్రసాద్, డ్వామా పిడీ వెంకట్రావు, నుడా విసి బాపు రెడ్డి, డిఇఓ గంగా భవాని, జిల్లా వ్యవసాయాధికారి సుధాకర్ రాజు, డీటీసి చందన్,పిడి హౌసింగ్ నాగరాజు, డిసిహెచ్ఎస్ రమేష్ నాధ్, ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, ఆర్ అండ్ బి ఎస్ఇ ,ఆర్‌డబ్యూఎస్ ఎస్ఇ, జిల్లా సిపిఓ ఎ.ఎస్ రాజు, హార్టీ కల్చర్ అధికారి యం.వి సుబ్బారెడ్డి, ఏపిఎంఐపి పిడి శ్రీనివాసులు, పశుసంవర్ధక శాఖ జెడి మహేశ్వరుడు, పిషరీస్ జెడి నాగేశ్వర రావు, దివ్యాంగుల శాఖ ఎడి ఆలి, అధికారులు పాల్గొన్నారు.

# టిడ్కో గృహ సముదాయాలను పరిశీలించిన మేయర్



**నెల్లూరు కార్పోరేషన్8ప్రభాతవార్త** నెల్లూరు కార్పోరేషన్ పరిధిలోని అల్లీపురం టిడ్కో గృహాల సముదాయాన్ని బుదవారం మేయర్ స్రవంతీ జయవర్ధన్ పరిశీలించారు. సముదాయాలలోని మౌళిక సదుపాయాల ఏర్పాట్లను ఆమె పరిశీలించారు.

ఈ సందర్బంగా మేయర్ మాట్లాడుతూ ప్రతి పేదవాడి కల సోంత ఇళ్లు అని అ కలను నేరవేర్చడమే ధ్యేయంగా రాష్ట ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇప్పటికే పలు ప్రాంతలలో పేదలకు అన్ని మౌళిక సదుపాయాలతో ఇల్లు నిర్మించి ఇవ్వడం జరిగిందన్నారు.

కరోనా ప్రభావంతో పనులు ఆగినా సాధారణ పరిస్ధితులు నెలకోన్న వెంటనే పనులు ప్రారంభించి రాష్టంలోనే అతి పెద్ద టిడ్కో గృహ సముదాయాన్ని అల్లీపురంలో 11248 గృహాలను పూర్తి చేసి నెల రోజుల లోపు పేద వారికి అందించే ఒక మహత్తర కార్యక్రమానికి అల్లీపురం వేదిక కాబోతుందన్నారు. అటువంటి నాయకునికి ప్రతి ఒక్కరు అండగా వుండాలని పిలుపునిచ్చారు.

ఈ ఇళ్లను రాష్ట ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పార్లమెంటు సభ్యుడు నెల్లూరు రూరల్ ఇన్‌చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా పేదలకు ఆందజేయడం జరుగుతుందని మేయర్ తెలిపారు.మేయర్ వెంట స్ధానిక వైసిపి నేతలు,అధికారులు వున్నారు.

# ఆడుదాం ఆంధ్రకు క్రీడా స్థలం పరిశీలన



**కోవూరు, నవంబరు8ప్రభాతవార్త :** కోవూరు మండలంలో డిసెంబర్ నెలలో జరిగే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు సంబంధించి అనువైన క్రీడా మైదానాలను బుధవారం పరిశ్రమల శాఖ జీఎం కేపీ సుధాకర్, ఎంపీడీవో శ్రీహరితో కలిసి నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్‌లో జరిగే ఈ క్రీడా పోటీలకు సంబంధించి క్రికెట్, వాలీబాల్, షటిల్, ఖోఖో, కబడ్డీ పోటీలకు సంబంధించి మండలంలో అనువైన క్రీడా మైదానాలను పరిశీలించడం జరిగిందన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, వశిష్ట ఆంగ్ల మాద్యమ పాఠశాల , గుమ్మలదిబ్బలోని ఉన్నత పాఠశాల, పాటూరు ఉన్నత పాఠశాలలోని క్రీడా ప్రాంగణాలను అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ దేవిక, గీతామాధురి ఉన్నారు.

**ముత్తుకూరు మండలంలో వాలీబాల్ కప్ 2023పోటీలను మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, గురుమూర్తి, ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి బుధవారం రాత్రి ప్రారంభించారు.**







# రెవెన్యూ లక్ష్యాలు సాధించడానికి కృషి చేయండి



**నెల్లూరు కార్పోరేషన్,నవంబరు8ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్ధ పరిధిలోని ఆస్ధి పన్ను కుళాయి పన్ను,డ్రైనేజ్ పన్ను,కమర్షియల్ భవనాల బకాయిల పన్ను యూజర్ చార్జీల వసూళ్లకై సచివాలయాలకు నిర్ధేశించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలని కమీషనర్ వికాస్ మర్మత్ సచివాలయాల అడ్మిన్,శానిటేషన్, అమెనిటీస్ కార్యదర్శులను ఆదేశించారు. నెల్లూరు నగరపాలక సంస్ధ పరిధిలోని సచివాలయ కార్యదర్శులు,ఇంజనీరింగ్, రెవెన్యూ విభాగం, ఆరోగ్య శాఖ, అధికారులతో బుదవారం స్ధానిక కస్తూరిభా కళాక్షేత్రంలో సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశానికి ఆలస్యంగా హాజరైన సచివాలయం కార్యదర్శులకు షోకేజ్ నోటీసులు జారీ చేయాలని కమీషనర్ ఆదేశించారు. పన్నుల వసూళ్లలో వెనుకబడిన కార్యదర్శులు తమ పనితీరు మెరుగుపరుచుకోవాలని హెచ్చరించారు.15 రోజులకు ఒక సారి రెవెన్యూ,కోళాయి పన్ను, యూజర్ చార్జీలు, వసుళ్ళపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించి పురోగతి పర్యవేక్షిస్తానని తెలిపారు. రానున్న మూడు నెల్లల్లో బకాయిలు పెండింగు లేకుండా అన్ని రకాల పన్నులను పూర్తి స్ధాయిలో వసూళ్ళను పూర్తి చేయాలని ఆదేశించారు. పన్నులు బకాయిలు వున్న వారికి అత్యవసర సర్వీసులు నిలుపుదల చేయాలని,అలాగే నోటీసులు జారీ చేసి నిర్ధేశించిన గడువులోగా వసూళ్లను పూర్తి చేయాలని సచివాలయాలకు నిర్ధేచించిన రెవెన్యూ లక్ష్యాలను అందుకోని కార్పోరేషన్ ఆదాయం పెంచి నగర అభివృద్ధికి కార్యదర్శులు అందరూ కృషి చేయాలని కమీషనర్ కోరారు.కుళాయి పన్నుల వసూళ్లు చాల తక్కువ స్ధాయిలో వుందని మొండి బకాయిలు వున్న వారికి నోటీసులు జారీ చేసి మంచి నీటి కనెక్షన్లు తోలగించాలని కమీషనర్ ఆదేశించారు ఆస్ధి పన్ను,కుళాయి పన్నుల వసూళ్ళు సచివాలయాల అడ్మీన్, అమెనిటీస్ కార్యదర్శుల భాద్యత అని,భాద్యతలను క్రమశిక్షణగా నిర్వర్తించాలని కమీషనర్ ఆదేశించారు. ప్రత్యేకంగా యాక్షన్ ప్లాన్ రూపోందించుకోని నెల రోజుల్లో పూరోగతి చూపాలని కమీషనర్ సూచించారు. మొండి బకాయిలు వున్న బకాయిదారుల వద్దకు వసూళ్లకు నిమిత్తము తన దృష్టికి తెచ్చిన ఎడల తాను ప్రత్యక్షంగా హాజరైతానని స్పష్టం చేశారు. యూజర్ చార్జీలు, ట్రేడ్ లైసెన్సు వసూళ్ళను సచివాలయాల శానిటేషన్ కార్యదర్శులు నిబద్దతో పూర్తి చేయాలని ఆదేశించారు. సచివాలయాల స్ధాయిలో పరిష్కరించలేని సమస్యల పరిష్కారం కోరకు ఉన్నతా దికారుల దృష్టికి తేవాలని సమస్యలు పునరావృత్తం కాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని కమీషనర్ సూచించారు. నగరపాలక సంస్ధ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంజయ్, చంద్రయ్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటరమణ,ప్రసాద్,రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇనస్పేక్టర్‌లు, సచివాలయం కార్యదర్వులు పాల్గోన్నారు.

## ఇ-స్టాంపుల పేరిట పాత స్టాంపుల అమ్మకాలను నిలిపివేయడం అన్యాయం



**కావలి, నవంబరు 8 ప్రభాతవార్త** : ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇ-స్టాంపు విధానం కారణంగా పాత స్టాంపుల అమ్మకాలను నిలిపివేయడం అత్యంత దారుణమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తెలిపారు. కావలి ఆర్డీవో కార్యాలయం ఎదుట బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆర్డీవో శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడారు. పాత స్టాంపులు ఎంతో దృడమైనవి, మన్నికైనవని తెలిపారు. సుమారు వంద సంవత్సరాలకు పైగా వుండే స్టాంప్‌లను అమ్మకుండా, దానిపై బతికే 25 మంది స్టాంప్ వెండార్లకు స్టాంప్‌లు లేకుండా చేశారన్నారు. దీంతో ఆ 25 మంది కుటుంబ సభ్యులు రోడ్డున పడేయడం అన్యాయమన్నారు. పుట్టుక నుంచి చావు వరకు ప్రతి అంశంలోనూ అఫిడవిట్ రూపంలో ప్రజలు ప్రభుత్వానికి సమర్పించాల్సి వుందన్నారు. ఆ స్టాంప్‌లు దృడంగా, మన్నికగా వుండేవన్నారు. ఆ స్టాంపులను ఎత్తివేసి జగనన్న సంస్కరణలో భాగంగా ఇస్టాంపింగ్ విధానం ప్రవేశపెట్టి ప్రజలను ఇబ్బంది పెడుతూ ఆఫీసుల చుట్టూ తిప్పుతున్నారన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్టాంప్‌లు విక్రయించకుండా, స్టాంప్‌లు విక్రయించే మహిళ వచ్చిన వినియోగదారులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారన్నారు. స్టాంప్‌లకు కృత్రిమ కొరతను సృష్టిస్తూ అధిక ధరలకు అమ్ముతున్నారని ఆరోపించారు. ఈ విధంగా చేయడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు.కావలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో స్టాంప్‌లు అమ్మే మహిళ దురుసు ప్రవర్తన వల్ల అందరూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆమె ప్రవర్తన వల్ల స్టాంపులు కొనుగోలు చేయకుండా బయట ప్రైవేట్ వెండర్ల దగ్గర అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తుందన్నారు.వెంటనే ఆ మహిళపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇస్టాంపింగ్ వల్ల ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం అన్యాయమన్నారు. పాత స్టాంప్‌లను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ముసలి శీనయ్య, పైడి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ప్రవాసాంధ్రులు

**బిట్రగుంట, నవంబరు 8 ప్రభాతవార్త** : బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం శ్రీ స్వామి వారిని, అమ్మవార్లను ప్రవాసాంధ్రులైన స్వర్గీయ అమర బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ చైర్మన్ బచ్చు కృష్ణకుమార్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవారి దర్శనానికి విచ్చేసిన వారికి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరామ్‌మాల్యాద్రి, ఈవో రాధాకృష్ణ, ఆలయ ప్రధాన అర్చకులు ఈపూరు సత్యనారాయణాచార్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం వారికి ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నూతన భవన నిర్మాణ పనులు పరిశీలించిన ప్రవాసాంధ్రులు

**బిట్రగుంట, నవంబరు 8 ప్రభాతవార్త** : బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం దిగువ భాగాన సుమారు కోటి పది లక్షల రూపాయలతో నిర్మిస్తున్న అన్నదాన సత్రం, కార్యనిర్వహణాధికారి కార్యాలయ భవనం నిర్మాణాలను ప్రవాసాంధ్రులు, స్వర్గీయ అమర బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ చైర్మన్ బచ్చు కృష్ణకుమార్ దంపతులు బుధవారం పరిశీలించారు. ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఐదు నెలల నుంచి వీటి నిర్మాణాలు జరుగుతున్న సంగతి విధితమే.ఇప్పటి వరకు జరిగిన పనుల్ని పరిశీలించిన అనంతరం నాణ్యతతో ఆధునిక వసతులతో వీటిని నిర్మించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరితగతిన పూర్తయితే వీటిని దేవస్థానానికి అప్పగించడం జరుగుతుందని తెలిపారు. వీరి వెంట దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ఈవో రాధాకృష్ణ, ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ ఆనందసాగర్, విశ్రాంత ఇంజనీర్ గోపికృష్ణలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ సమావేశం



**అల్లూరు, నవంబరు 8 ప్రభాతవార్త** : అల్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమాన్ని బుధవారం డ్వామా అడిషినల్ ప్రాజెక్టు డైరెక్టర్ డి.సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. 2022-23 సంవత్సరానికి గాను ఉపాధి హామీ పథకంకు సంబంధించి మండలంలోని పంచాయతీలలో గత నెల 26 నుండి ఈ నెల 5వ తేది వరకు సోషల్ ఆడిట్ బృందం వారిచే క్షేత్ర స్థాయిలో 644 పనులకు 4 కోట్ల 93 లక్షలు ఖర్చు చేసిన వర్క్‌లకు సంబంధించి సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ మృదుల, సత్యనారాయణ, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, ఎంపిడివో శ్రీదేవి, సిఆర్‌పిలు, డిఆర్‌పిలు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సహాయకులు, వెల్ఫేర్ సహాయకులు, ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న గృహనిర్మాణాలకు భూమి పూజ

**కలువాయి నవంబర్ 8 ప్రభాతవార్త** : కుల్లూరు పంచాయితీ పరిధిలోని వెంకటరెడ్డిపల్లి ,రాజుపాళెం, గ్రామాలకు సంబందించి 41 ఇండ్లకు బుధవారం సచివాలయాల మండల కన్వీనర్ మాదాసు యజ్ఞపవన్ భూమి పూజ చేశారు.ఇళ్ళు లేని ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు ఉండాలనే దృడ సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గృహనిర్మాణాలకు శ్రీకారం చుట్టారని ఆయన తె లిపారు. సంబందిత అధికారులు యుద్దప్రాతిపదికన ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్దానిక నాయకులు సంబంధిత అధికారులు పాల్గోన్నారు.

## టీవీ9పై చర్యలు తీసుకోవాలి




**నెల్లూరు క్రైమ్, నవంబర్ 8, ప్రభాతవార్త** : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ పిలుపు మేరకు వేదాయపాలెం పోలీసు స్టేషన్‌లో తెలుగుదేశం పార్టీ నాయకులు మహాసేన రాజేష్‌పై అక్రమంగా తప్పుడు కేసులు పెట్టిన టీవీ9 ఛానల్ న్యూస్ రీడర్ రజనీకాంత్‌పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మాతంగి కృష్ణ ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.వెంకటనారాయణకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాతంగి కృష్ణ మాట్లాడుతూ తప్పుడు కేసులు పెట్టి అక్రమంగా దళితులు గొంతు నొక్కాలని చూస్తున్నారని ఇది ఎంత మాత్రం మంచి పద్దతి కాదని హెచ్చరించారు. ఎవరు ఎన్ని కేసులు పెట్టిన తాము ఎవరికి భయపడేది లేదని వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు టీడీపీకి పట్టం కట్టి మరోసారి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉయ్యాల జగన్, ఎస్ఎస్సి ప్రధాన కార్యదర్శి నందిపాటి ఇజ్రాయిల్, కొత్త చిన్న, ఆంజనేయులు, రేగుంట మణి, యద్దల ప్రసాద్, సిసింద్రి, నవీన్, ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## "ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి " కార్యక్రమాన్ని జయప్రదం చేయండి




**ఆత్మకూరు,నవంబర్8,ప్రభాతవార్త** : సంక్షేమ పథకాల స ృష్టికర్త , అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారుల ఇళ్ళకే చేర్చిన ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కు మరోసారి సిఎం కావాలని నిర్వహిస్తున్న " ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి" కార్యక్రమాన్ని ప్రజలు, కార్యకర్తలు, నాయకులు జయప్రదం చేయాలని ఆత్మకూరు వైసిపి నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో ఆయన సూచనల మేరకు బుధవారం పట్టణ పార్టీ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి , జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సి.హెచ్.ఆదిశేషయ్యల ఆధ్వర్యంలో నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 4సంవత్సరాల వ్యవధిలో వందలాది సంక్షేమ పథకాలను కోట్లాది మంది లబ్ధిదారులకుల అందజేసిన ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి దేశంలోనే ఆదర్శంగా నిలిచార న్నారు. పలు రాష్ట్రాలు సిఎం రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలను తమ రాష్ట్రాల్లో అమలు చేసేందుకు అధ్యయనం చేస్తున్నాయంటే ముఖ్యమంత్రి గొప్పతనం అర్థమవుతుందన్నారు. ఆంధ్రకు జగనే సిఎం ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తాను చేసిన పనులు సంక్షేమాలను చూసి ఆశీర్వదించి తిరిగి సిఎంగా అవకాశం ఇవ్వాలని జగనన్న కోరుతున్నారంటే రాజకీయాల్లో సరికొత్త ఒరవడిని స ృష్టించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మున్సిపల్ పరిధిలోని 8స చివాలయాల్లో వరుసగా గురువారం నుంచి కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లుల అధికారులు, పార్టీ నాయ కులు భాగస్వామ్యం కావాలని వారు కోరారు. ఈకా ర్యక్రమంలో మున్సిపల చైర్‌పర్సన్ జి.వెంకటరమ ణమ్మ, వైస్‌చైర్మెన్ డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్, డా క్టర్ ప్రణీత్, కొండా వెంకటేశ్వర్లు , కౌన్సిలర్ మహబూబ్‌బాషా, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, మణి, కేతా రవీంద్రారెడ్డి , అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## చెరువుని తలపిస్తున్న అన్నగారిపాళెం రహదారి



**కావలి రూరల్, నవంబరు 8 ప్రభాతవార్త** : గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం ప్రధాన రహదారి నీటిలో మునిగిపోయి చెరువుని తలపిస్తుంది.దీంతో ఈ రహదారిపై వెళ్లే ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డుకు ఇరువైపుల వున్న ఇళ్లు ఎత్తులో వుండటంతో వర్షపు నీరు పోయే మార్గం లేక రోడ్డుపై ప్రవహిస్తున్నాయి. నీరు నిలిచి వుండటంతో ఎక్కడ రోడ్డు వుందో, ఎక్కడ గోతులు వున్నాయో కూడా అర్ధం కాని పరిస్థితి వుంది. గ్రామ పంచాయతీ అధికారులు వర్షం వచ్చినప్పుడు తాత్కాలికంగా పనులు చేసి ఈ నీటిని కొంత మేరకు తొలగించడం కూడా గతంలో జరుగుతుందేది కానీ శాశ్వితంగా పరిష్కరించలేకపోతున్నారు. ఈ రోడ్డు మార్గం ద్వారా బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు, అల్లూరు,బోగోలు మండలాలకు వందలాది వాహనాలు వెళ్తుంటాయి. అంతేకాకుండా కావలి పట్టణానికి, సముద్ర తీరానికి, రామాయపట్నం పోర్టుకు కూడా ఈ రోడ్డు ప్రధాన రహదారి. ఇంత ప్రాధాన్యత కలిగిన ఈ రహదారి చెరువుని తలపిస్తుండటంతో వాహనదారులు భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రోడ్డు అభివృద్ధికి కృషి చేసి వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పారిశుధ్య పరిస్థితి అధ్వానంగా ఉండటంతో పొంచివున్న వ్యాధులు

**బిట్రగుంట, నవంబరు 8 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని బోగోలు, విశ్వనాధరావుపేట మేజర్ పంచాయతీలతో పాటు మైనర్ పంచాయతీలలో కూడా పారిశుధ్యంపై పాలకులు, అధికారులు శ్రద్ధ కనపర్చకపోవడంతో కురుస్తున్న వర్షాల వల్ల కుప్పలు తెప్పలుగా వున్న చెత్తాచెదారం కుళ్లి దోమల బెడద తీవ్రంగా వుంది. దీనివల్ల టైఫాయిడ్,డెంగ్యూ వంటి విషజ్వరాల బారిన ఎక్కడ పడతామోనని ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీరాజ్, వైద్యశాఖాధికారులు సంయుక్తంగా ప్రతి శుక్రవారం గతంలో డ్రైడేగా నిర్వహించి ప్రతి ఇంటిని తనిఖీ చేసి నీటి గుంటలు నిల్వ లేకుండా పలు సూచనలు ఇచ్చే వారు. అయితే ప్రస్తుతం గ్రామాలలో డ్రైడే విధానంపై ప్రజలకు అవగాహన కల్గించకపోవడంతో వీటి వల్ల కూడా ప్రజలు విషజ్వరాలు, డెంగ్యూ వంటి వ్యాధులు పడే అవకాశం వుంది. ఇకనైనా పాలకులు, అధికారులు స్పందించి పారిశుధ్యం మెరుగుదల, మురుగు కాలువలు శుభ్రం చేయడం వంటి పనులు యుద్ధప్రాతిపదికపై నిర్వహించాల్సి వుంది.

## ప్రాధమిక పాఠశాల స్థలం కబ్జా పై నిరసన

**మనుబోలు,నవంబర్ 8,ప్రభాతవార్త** : మండలం లోని మడమనూరు గ్రామ పాధమిక పాఠశాల స్థలం కబ్జాకు గురైవుతుందనీ ఆ గ్రామస్తులు బుధవారం ఉదయం ఎంఈఓ కార్యాలయం వద్ద నిరసన తెలు పుతూ ఆందోళన చేశారు.సుమారు 30 మంది వి ద్యార్థుల తల్లిదండ్రులు మనుబోలు కు వచ్చి ప్రభు త్వ పాఠశాల స్థలం కబ్జా పై ఎంఈఓ కి అర్జీ ఇచ్చి నిరసన తెలిపారు.

మూడు తరాలు చదువుకున్న ఈ పాఠశాల గురించి మండల విద్యాశాఖ నిర్లక్ష్యం వహిస్తుందనీ తల్లిదండ్రులు ఆరోపించారు.ప్రహరి గోడ కట్టించడంలో మండల విద్యాశాఖ విఫలమైందనీ విమర్శించారు.ఫలితంగా పాఠశాల స్థలంలోకి బర్రెలు,గొర్రెలు,పందులు,మేకలు సంచరి స్తూ మలమూత్ర విసర్జన చేసి పాఠశాల వాతావ ం ణాన్ని పాడుచేస్తున్నాయనీ చెప్పారు.ఈ సమస్య విన్న ఎంఈఓ శేషాద్రినాయుడు మాట్లాడుతూ వ్యవ సాయ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి దృష్టి కి తీసు కువెళ్ళి ప్రహారి గోడ నిర్మించేందుకు ప్రయత్నిస్తానని హామి ఇచ్చారు.ఈ నిరసన



కార్యక్రమములో వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు తలారి దేవదానం,ఎం.సతీష్,పృధ్విభాను,మానసా, గుమ్మా నరేష్,కంద్రాతి ఈశ్వరయ్య ,చప్పనం రోజా,బండి చంద్రిక,ఎస్‌కె తహిన్,ఎస్‌కె మదీనా,ఎస్‌కె వహీ దా,ఏటూరి నారాయణమ్మ పాల్గొన్నారు.

## జనిగర్ల మహేంద్ర యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆర్టీసీ అధికారులు

**కావలి రూరల్, నవంబరు 8 ప్రభాతవార్త** : ప్రముఖ రియల్టర్, వైసిపి నేత జనిగర్ల మహేంద్ర యాదవ్ జన్మదినం సందర్బంగా బుధవారం ఆయనను కావలి ఆర్టీసీ అధికారులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మహేంద్ర యాదవ్‌కు కావలి ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్.శ్రీనివాసులు, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కె.వి.ఆర్.బాబు, కార్గో మార్కెటింగ్ ఇన్‌చార్జ్ డి.రవిప్రకాష్, మస్తాన్, విజయ్‌బాబు, వెంకటేశ్వర్లు పూలబొకె అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శబరిమలై యాత్రకు కావలి ఆర్టీసి బస్సులను వినియోగించుకోవాలని అధికారులు ఆయనను కోరారు. గత సంవత్సరం కంటే ఎక్కువ బస్సులు కావలి ఆర్టీసి డిపో నుండి శబరిమలై యాత్రకు వినియోగించుకుంటానని వారికి మహేంద్ర యాదవ్ హామీ ఇచ్చారు.



నెల్లూరురూరల్‌లో తోటపల్లిగూడూరుకు సంబంధించిన సబ్‌స్టేషన్‌ను ప్రారంభించిన మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, గురుమూర్తి తదితరులు.





## కొద్దిపాటి వర్షానికే చిద్రమైన రోడ్లు



**బిట్రగుంట, నవంబరు 8 ప్రభాతవార్త** బోగోలు మండలంలో గత రెండు రోజుల నుండి కురుస్తున్న తేలిక పాటి వర్షాలకే గ్రామీణ అంతర్గత రోడ్లతో పాటు కప్పరాళ్ళతిప్ప నుండి చెంచులక్ష్మీవరం వరకు వున్న ఆర్అ ర్బి రోడ్డు, జువ్వలదిన్నె నుండి తుమ్మలపెంటకు వెళ్లే ఆర్అండ్బి రోడ్ల గుంతలమయమై వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా ఆర్అండ్బి రోడ్లకు మరమ్మతులు చేపట్టకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ద్విచక్రవాహనాలు గుంతల్లో దిగి ప్రమా దాల బారినపడుతున్నారు. గ్రామీణ రహదారులు కూడా మరమ్మతులు చేయకపోవడంతో బురదమయమై పాదచారులకు సైతం అసౌకర్యానికి తయారవుతున్నాయి. వీటిపై సంబంధిత అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ముఖం చాటేసిన ప్రజా ప్రతినిధులు ...
## వచ్చామా వెళ్ళామా అనే రితీలో అధికారులు






**వరికుంటపాడు, నవంబర్ 8, ప్రభాతవార్త :** మండలంలో ఉన్న సమస్యల గుర్తింపు, పరిష్కారానికి జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష కోసం ప్రతి మూడు నెలలకు ఓ సారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి నిధులు ఇవ్వలేదనే కారణంతోనో లేక మీటింగ్ లకు వచ్చినా ఒరిగేది ఏమి లేదనే కారణమో తెలియదు గాని ఎంపిటిసి సభ్యులు ,సర్పంచ్ ల తో పాటు,జెడ్పిటిసి సభ్యుడు సైతం ముఖం చాటేశారు.స్థానిక స్త్రీ శక్తి భవనంలో బుధవారం ఎంపీపీ గవదకట్ల వెంకట లక్ష్మమ్మ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎన్నడు లేని విధంగా ఎంపీపీ తో వైస్ ఎంపీపీ 1 మధు,తిమ్మారెడ్డిపల్లి ఎంపిటిసి సభ్యురాలు వసంతకుమారి లు మాత్రమే హాజరు కావడం,కోరం ఉందే లేదో తెలియకపోవడంతో 11 గంటల తరువాత సమావేశం ప్రారంభం అయ్యింది.మండలంలో 9 మంది ఎంపిటిసి సభ్యులు ఉండగా ,అందరూ కూడా అధికార పార్టీకే చెందిన వారు కావడం విశేషం.అలాగే 24 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో 6 మంది సర్పంచ్ లు మాత్రమో హాజరుకాగా ,సమావేశ మందిరంలోకి వచ్చిన వివిధ శాఖల అధికారులకు ఏమి జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది.తిరిగ్గా ప్రారంభం అయిన సమావేశంలో ఎంపి డిఓ చేవూరి.శ్రీదేవి అంతా తానై వ్యవహరిస్తూ వివిధ శాఖల పై సమీక్షను ప్రారంభంచగా,మండల అధికారులు కూడా ఎదో వచ్చాము తమ శాఖ వివరాలు తెలిపామా,సమావేశంతో తమ సంబంధం లేనట్లు కొంత మంది వెళ్ళిపోవడం,మరికొంత మంది తమ సెల్ ఫోన్ లను చూసుకుంటూ కాలక్షేపం చేయడం అక్కడ జ



రుగుతుంది మండల సమావేశామోనా అనే విమర్శలు వినిపించాయి.మరి కొన్నిశాఖల అధికారలు అస్సలు ఈ మీటింగ్తో ఎలాంటి సంబంధం లేనట్లు రాకుండానే డుమ్మా కొట్టడం,ఆ విషయాన్ని సైతం సమావేశానికి హాజరైన సొసైటి అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు సైతం లేవనెత్తడం ఇక్కడ పని చేసే అధికారుల పనీ తీరును ఎండగడుతుంది.శాఖల పై సమీక్ష లో వరికుంటపాడు సర్పంచ్ కొండెపోగు దిలీప్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రమైన తన పంచాయతీకి కార్యదర్శి పోస్టు దోబుచులాటగా మారిందనీ,కార్యదర్శి లేక పోవడం తో ఉపాధి హామి జాబ్ కార్డు కోసం 15 రోజులుగా ప్రజలు సచివాలయం చుట్టూ తిరుగుతున్నారనీ చెప్పబోగా,ఎంపిడిఓ కల్పించుకొని 15 రోజులకే సమస్యలు పుట్టుకు వస్తాయా అని ప్రశ్నించడం తో సర్పంచ్ కు ఏమి చెప్పాలో తెలియనీ పరిస్థితి నెలకొంది.ఇన్చార్జీ ఈఓఆర్డి సికిందర్ పంచాయతీ రాజ్ విభాగానికి సంబందించి చెపుతూ పంచాయతీ ల్లో నిధుల కొరత వలన పనుల్లో జాప్యం జరుగుతుందని చెప్పడం ,నిధులు కోసం ఇంటి పన్నులను తప్పక వసూల్లు చేయాలనీ సూచించారు.ఇంటి పన్నులు కట్టక పోతే గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ప్రశ్నించే హక్కు లేదనే విధంగా ఎంపిడిఓ ఈ సందర్భంగా ఉదారించడం విశేషం..ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారుల తమ శాఖలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు.అనంతరం సొసైటి అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు మాట్లాడుతూ తమ సొసైటి ద్వారా కోట్ల ల్లో రైతులకు రుణాలు ఇవ్వడమే కాక,ఎరువులను ప్రజలకు అందించడంలో నియోజకవర్గం లో ప్రధమ స్థానంలో వరికుంటపాడు సొసైటి నిలిచిదనీ తెలిపారు.తహశీల్దార్ నేలపాటి మల్లికార్జున మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే 6 రెవిన్యూ గ్రామాల్లో రీ సర్వే జరిగిందనీ,ఈ రీ సర్వే కు ప్రజా ప్రతినిధులు సహకరించాలనీ కోరారు.ఎంపిటిసి సభ్యురాలు వసంతకుమారి,వైస్ ఎంపిపి చెంచల మధులుసమావేశం మధ్యలోనే మధ్యలోనేవెళ్ళిపోవడంకోసమెరుపు.

**పోలీ సులతో నిండిపోయిన ఎంపిడిఓ కార్యాలయం :** మండల సర్వసభ్య సమావేశం జరు గుతుండడంతో దుత్తలూరు ఎస్సై ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం మొత్తం పోలీసులతో నిండిపోయింది.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తుగానే చర్యలు తీసుకున్నారు.ఈ సమావేశానికి వచ్చిన ప్రజా ప్రతినిధులు కంటే పోలీసులే ఎక్కువ మంది ఉన్నారంటూ అక్కడి వచ్చిన వారు చలోక్తులు విసరడం హాస్యస్పదం గా మారింది. ఈ సమావేశంలో మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ జిలానీ భాష,ఎంఈఓ షావుద్దీన్, ఎఓ రవికుమార్,ఎఈ లు జిలానీ,నందకిషోర్,ఐసిడిఎస్ సూపర్ వైజర్లు తేజశ్విని,కళావతి,ఎపియం వైనారూత్,పశు వైద్యాధికారి రాఘవేంద్ర శర్మ,ఈసి హాజరత్ నాయక్ ,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బాణా సంచా దుకాణదారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి



**కోవూరు, నవంబరు8ప్రభాతవార్త :** కోవూరు సర్కిల్ పరిధిలోని కోవూరు, ఇందుకూరుపేట మండలాలకు సంబంధించి దీపావళి పర్వదినం సందర్భంగా దుకాణాలు ఏర్పాటు చేసే వ్యాపారస్తులు దానికి సంబంధించిన ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోవూరు సీఐ డి. వెంకటేశ్వరరావు అన్నారు. కోవూరులోని సర్కిల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి షాపులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఎక్కడైనా అక్రమంగా టపాసులు తయారు చేయడం నిషేదమన్నారు. అటువంటి చర్యలకు పాల్పడితే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు.. అదేవిధంగా షాపు ప్రాంతాల్లో అగ్నిమాపక నిరోధ యంత్రాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇసుక, నీళ్లు తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. ఈ బాణాసంచా వ్యాపారస్తులు తప్పనిసరిగా ప్రభుత్వం ద్వారా లైసెన్సు పొంది ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎస్సై రంగనాథ్గౌడ్, ఇందుకూరుపేట ఎస్సైవీ ంద్రబాబు, తదితరులు ఉన్నారు.

## మోపెడ్ యాత్ర చేస్తున్న రాజుకు సన్మానం



**కోవూరు, నవంబరు8ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరలా జగన్మోహన్రెడ్డి రావాలంటూ జలదంకి మండలం అన్నవరం గ్రామంకు చెందిన ఏ. రాజు అక్టోబర్ 1వ తేదిన మోపెడ్ ద్వారా రాష్ట్రంలోని అన్ని మండలాల్లో పర్యటించేందుకు యాత్ర ప్రారంభించారు. ఈ మేరకు ఆ మోపెడ్ యాత్ర బుధవారం కోవూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా రాజును రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి చైర్మన్ డి. నిరంజన్బాబురెడ్డి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరలా జగన్ మోహన్రెడ్డి రావాలంటూ రాజు చేస్తున్న ఈ యాత్ర పూర్తిస్థాయిలో విజయవంతం కావాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గతంలో కూడా రాజు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఇదే విధంగా యాత్ర చేపట్టడం అభినందనీయమన్నారు.పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్రెడ్డి, కోవూరు మండలం వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు హరిప్రసాద్రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రాజగోపాల్, నేతలు అంజన్రావు, నాగరాజు, రమేష్, శివకోటారెడ్డి, గిరీష్, సచివాలయ కన్వీనర్ కె. ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## అఖిలపక్ష ప్రదర్శనలు జయప్రదం చేయాలి

**కోవూరు, నవంబరు8ప్రభాతవార్త :** రాజ్యాంగాన్ని కాపాడాలి.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటూ నవంబర్ 14వ తేది జరిగే అఖిలపక్ష ప్రదర్శన కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని కోవూరు మండల అఖిలపక్ష నేతలు పిలుపునిచ్చారు. కోవూరులోని ఆర్అండ్బీ అతిథి గృహ ప్రాంగణంలో బుధవారం ఈ ప్రదర్శనకు సంబంధించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల దీనికి సంబంధించి అఖిలపక్ష కమిటీతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో రాజ్యాంగబద్ధ పరిపాలన చాలడం లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే రాజ్యాంగ వ్యతిరేక జీవోలను హైకోర్టు కొట్టేసినా న్యాయ వ్యవస్థ మీద దాడులకు తెగబడుతున్నారన్నారు. గురుదేవునితో సమానమైన ఉపాధ్యాయులు హక్కుల కోసం పోరాడాలని పిలుపునిస్తే వారిపై కేసులు నమోదు చేయడమే కాకుండా ప్రతి నెల 1వ తేది వారికి జీతాలు ఇవ్వకుండా మానసిక క్షోభకు గురిచేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రజా సంక్షేమం కోరే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, మేధావులు ఈ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎన్. రమణయ్య, డి. కామేశ్వరరావు, షేక్ యస్థాని, షేక్ చాన్బాషా, టీడీపీ నాయకులు మల్లారెడ్డి, శ్యామ్, టవికుమార్, గోవిందు, కాంగ్రెస్ నాయకులు జి. ఖాసీం, జనసేన నేతలు గుడి హరికుమార్రెడ్డి , షేక్ అల్తాఫ్, పి. మారుతీ తన్మయ్, తదితరులు ఉన్నారు.

## కోవూరు సీఐను అభినందించిన నేతలు



**కోవూరు, నవంబరు 8ప్రభాతవార్త :** కోవూరు సర్కిల్ ఇన్స్పెక్టర్గా బుధవారం బాధ్యతలు స్వీకరించి డి. వెంకటేశ్వరరావును డీఎల్డీఏ డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్రెడ్డి, పడుగుపాడు ఉప సర్పంచ్ షేక్ అహ్మద్, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, సచివాలయం కన్వీనర్ ప్రసాద్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, బొకేలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బాబురావు, జలజీవన్ మిషన్ డైరెక్టర్ రవీంద్ర, శివకోటారెడ్డి, తదితరులు ఉన్నారు.

## 57.50 కోట్లతో రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు



**కోవూరు, నవంబరు8ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో 57.50 కోట్ల వ్యయంతో రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు చేపట్టడం జరిగిందని ఆర్అండ్బీ డీఈ ఏ. వేణుగోపాల్ తెలిపారు. స్థానిక డీఈ కార్యాలయంలో బుధవారం ఆయన మా ట్లాడుతూ బుచ్చి-ఊటుకూరు రోడ్డు నిర్మాణానికి 42 కోట్లు, సాలుచింతల సెంటర్ నుంచి జాతీయ రహదారి వరకు , కోవూరు కలుజుకు బ్రిడ్జి నిర్మాణానికి గానూ 2.25 కోట్లు, నార్తు రాజుపాలెం నుంచి బుచ్చి వంకు 2.50 కోట్లు , ఓల్డ్ ఎంసీ రోడునడ నుంచి రాజుపాలెం వరకు 1.20 లక్షలు, ఊటుకూరు-పొన్నపూడి పెద్దపాలెం వరకు 1.50 లక్షలు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుంచి వీటి నిర్మాణానికి నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కోవూరులోని ఆర్అండ్బీ అతిథి గృహానికి 25 లక్షలు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు.

## 100సార్లు రక్తదానం చేసిన అజయ్బాబు



నెల్లూరు నవంబర్ 8, ప్రభాతవార్త-వైద్యం ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ పలువురిని రక్తదానం చేయమని ప్రేరేపిస్తూ ఉపాధ్యాయుల్లో 100వ సారి మొట్ట మొదటగా రక్తదానం చేసిన వ్యక్తి కె అజయ్బాబుని ఎమ్మెల్సీ, ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ నెల్లూరు శాఖ చైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖర్రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లాశాఖ బ్లడ్ సెంటర్కు అజయ్బాబు కన్వీనర్గా ఉంటూ ఎంతో మందిని రక్తదానం చేసే దిశగా చైతన్య చేస్తున్నా దన్నారు. అజయ్బాబుని పర్వ తరెడ్డి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్ర మంలో రెడ్క్రాస్ కన్వీనర్లు యు మురళికృష్ణ, అరిగెల సాయిరాం, పి లోకేష్, సిహెచ్ సరితారాణి, ప్రశాంత్రెడ్డి, రెడ్క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దోపిడీ దుర్మార్గాలను ప్రశ్నిస్తే దూషిస్తారా

**నెల్లూరు నవంబర్ 8, ప్రభాతవార్త-వైద్యం** ప్రభుత్వం చేస్తున్న దోపిడీ, దుర్మార్గాలను ప్రశ్నిస్తే ఒక మహిళని కూడా చూడకుండా పురంధ్రీశ్వరిని, వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి మీడియాలో అసభ్యపదజాలంతో దూషించడం సరికాదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ జిల్లా అధ్యక్షుడు గుండపల్లి భరత్కుమార్యాదవ్ మండిపడ్డారు. బుధవారం నగరంలోని విజయసాయిరెడ్డి తాళ్ళపూడి గ్రామంలో జన్మించిన తరువాత విశాఖపట్నం నుంచి నిన్ను తరిమేస్తే కొస్తాలోకి వచ్చిన అనంతరం తాళ్ళపూడిని ఎన్నిసార్లు సందర్శించావని, మీ బంధువులని, మీ వాళ్ళని ఏనాడైనా పలకరించిన పాపానపోలేదన్నారు. నువ్వు అధికారంలోకి వచ్చిన తరువాత ఆ గ్రామ ప్రజలు గ్రామాభివృద్ధి గురించి అడిగితే రూ.3కోట్లతో అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చి మాట తప్పింది నువ్వుకాదా విజయసాయిరెడ్డి అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసమని చేపట్టిన బస్సుయాత్ర ఎందుకో చెప్పాలన్నారు. మీరు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎస్సీలను హత్య చేశారు, అనేకమంది బీసీలపై అక్రమ కేసులు పెట్టారు, ఎస్టీల భూములను దౌర్జన్యంగా కాలుకున్నారనేది నిజం కాదాని ప్రశ్నించారు, వాటన్నింటినీ కప్పిపుచ్చుకునేందుకే ఈ బస్సుయాత్రని భరత్ అన్నారు. విజయసాయిరెడ్డి మా రాష్ట్ర అధ్యక్షురాలు పురంధ్రీశ్వరిపై అవాకులు, చెవాకులు పేలితే బీజేపీ ప్రతి కార్యకర్త నీ అంతు చూస్తారని గుండ్లపల్లి హెచ్చరించారు. నీ గ్రామం నుంచి పారిపోయిన దగ్గర నుంచి జైలు జీవితం వరకు అన్ని బయటపెడతామని ఆయన హెచ్చరించారు. గతంలో నువ్వు కనీసం కౌన్సిలర్గా పోటీ చేసైనా గెలిచారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో మద్యం దుకాణాలను పెట్టి, సారాని ధరలను పెంచి డిజిటల్ లావాదేవీలు జరపకుండా డబ్బులకి అమ్ముతున్నది నిజం కాదాని ఆయన నిలదీశారు. పాదయాత్రలో మద్య నిషేదమని చెప్పి నేడు మహిళల తాళి తెంచుతున్నది మీరు కాదాన్నారు. మీరు పెట్టిన కొత్త నాశిరకం మద్యంతో ఎంతో ప్రాణాలు గాలిలో కలిసిపోయిన విషయం రాష్ట్రవ్యాప్తంగా అందరికి జగన్ ఎరిగిన సత్యమన్నారు. కావలిలో జగనన్న ఇళ్ళ పేరుతో నాశిరకం నిర్మాణాలు చేయడంతో ఆ ఇళ్ళు అప్పుడే కుంగిపోయాయని, పెచ్చులు ఊడిపోతూ, ఎప్పుడెప్పుడ శిధిలావస్థకు చేరుకుందామానే పరిస్థితిల్లో ఉన్నాయని, అవన్నీ వైసీపీకి చెందిన నాయకులు ఇళ్ళు నిర్మిస్తున్నారని, వెంటనే వాటిపై కలెక్టర్ విచారణ చేయించి కమిషన్ల కోసం కక్కుర్తి పడిన వాళ్ళని, ఇళ్ళ నిర్మాణాల కాంట్రాక్టర్పై చర్యలు చేపట్టిలన్నారు, ఆ నియోజకవర్గ ఎమ్మెల్యేకి వాటిలో ఎంతముట్టిందో బయట పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కొంతమంది ఎమ్మెల్యేలు మేము చేసిన అభివృద్ధి ఎవరూ చేయలేదంటున్నారని వాళ్లు చేసిన అభివృద్ధి రోడ్లు గుంతల రూపంలో తెలియచేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎన్ఆర్జీసీ కింద కూలీలకు రెండు మస్టర్లు వేసి, పనిచేసిన చెయ్యకపోయినా వారందరిని బస్సుయాత్రలో కూర్చోపెడుతున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రం ఇస్తున్న నిధులను కూడా మేము ఇస్తున్నామని సిగ్గులేకుండా చెప్పుకుంటున్నారని విమర్శించాడు. రాజ్యసభ సభ్యుడుగా పదవి పొంది నువ్వు చేసిన దందాలు చేస్తూ మానేతని విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని మాట్లాడే ముందు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని ఆయన హెచ్చరించారు. ఇక్కడ మాట్లాడేసి డిల్లీలో మా నేతలు కాళ్ళు పట్టుకోవడం నీకు సిగ్గుగా లేదా విజయసాయిరెడ్డి అని నిలదీశారు. ఇకపై పురంధ్రీశ్వరిని అసభ్యపదజాలంతో దూషిస్తే ఎక్కడికక్కడ బీజేపీ కార్యకర్తలు అడ్డుకుంటామాని విజయసాయిరెడ్డిని ఆయన హెచ్చరించారు. వైసీపీ ఎమ్మెల్యే, మంత్రులారా ఆరునెలల తరువాత, మీరు హత్యలు, దౌర్జన్యాలు, దోపిడీలకు శిక్ష అనుభవించక తప్పదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కందికట్ల రాజేశ్వరి కుడుముల గిరికుమార్గౌడ్, చిలక ప్రవీణ్, గుత్తా అశోక్నాయుడు, ప్రసన్న, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శ్రీధర్రెడ్డి సమక్షంలో చేరికలు



**నెల్లూరు నవంబర్ 8, ప్రభాతవార్త-వైద్యం** రూరల్ నియోజకవర్గ పరిధిలోని 35వ డివిజనుకు చెందిన గిరిష్కుమార్యాదవ్ వారి మిత్ర బృందంతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి సమక్షంలో బుధవారం రూరల్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీధర్రెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరు తెలుగుదేశం పార్టీకి ఓటువేసి చంద్రబాబునాయుడుని సీఎంగా చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. తద్వారా గ్రామ, మండల, డివిజను, కేంద్ర స్థాయిలో అభివృద్ధి సాధ్యమౌతుందన్నారు. ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక లక్షలాది కోట్ల రూపాయల అప్పుల్లో కూరుకోపోయిందన్నారు. దానిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరు టీడీపీ గెలిపించాలని శ్రీధర్రెడ్డి కోరారు. ఈ చేరికల్లో మన్నెం పెంచలనాయుడు, సిహెచ్ లక్ష్మిరెడ్డి, వి వెంకటరమణ, మల్లికుమార్, బిల్లుపాటి రవి,కందం ప్రవీణ్, కుందం రాజేష్, నాగేంద్రయాదవ్, అక్బర్, పి చక్రి, రెట్టి సురేష్, రెట్టి చిన్న, సిహెచ్ సురేష్, ఎమ్ రాణి, టి సుధీర్, ఏ మస్తాన్, డి గుణ, పఠాన్ బ్రువన్, షేక్ సలీం, మాధవ్, గోపి, జ్ఞానేశ్వర్, తులసి, శీను తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందరెడ్డిని సన్మానించిన సుధాకర్రావు



**నెల్లూరు నవంబర్ 8, ప్రభాతవార్త-వైద్యం** ఇందిరా డెంటల్ ఆసుపత్రి అధినేత డాక్టర్ వివేకానందరెడ్డిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా చైర్మన్ చేజర్ల సుధాకర్రావు, జిల్లా జనరల్ సెక్రెటరీ దేవిరెడ్డి రమణారెడ్డి, మల్లంపూడి సతీష్కుమార్రెడ్డిలు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చేజర్ల మాట్లాడుతూ అనేక ఏళ్ళుగా జిల్లాలోని పలు శాఖల చిరుద్యోగులు, అవుట్ సోర్సింగు ఉద్యోగులకు దంత సంబంధిత సమస్యలు వచ్చినప్పుడు ఆర్థిక పరిస్థితిని బట్టి అనేకమందికి ఉచితంగా సేవలను అందించాడన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీజీఎఫ్ జిల్లా కన్వీనర్ పిల్లి హరీష్రెడ్డి, జిల్లా కోశాధికారి మట్లే బాలరాజు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీలు కె మల్లిఖార్జున, యమ్ కిరణ్కుమార్, జాయింట్ సెక్రకటరీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పార్మర్ ప్రోడ్యూసర్లో రైతులు బాగస్వాములు కండి




బుచ్చి **నవంబర్ 8 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ పరిధిలోని కోనేటిమిట్టలో బుచ్చిరెడ్డిపాళెం మండలం ఫార్మర్ ప్రోడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ( సింహపురి వైద్యసేవా సంస్థ అనుబంధం) కార్యాలయాన్ని ప్రారంభోత్సవం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అగ్రికల్చర్ ఏడిఎ డి.సుజాత, కోవూరు అగ్రికల్చర్ ఏఇ ఎం.సురేంద్రరెడ్డి, రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏడిఎ సుజాత మాట్లాడుతు రైతు ఉత్పత్తి దారుల సంస్థ అంటే రైతులు నిర్మించుకొని నిర్వహణ చేసుకునే సంస్థ,రైతులే స్వయంగా ప్రమోటర్లుగా,డైరక్టర్లుగా,షేర్హోల్డర్స్గా ఉంటారని ఈ రైతు ఉత్పత్తి దారుల సంస్థలో కనీసం 3 వందల మంది రైతులు సభ్యులుగా చేరాలని రోజువారి నిర్వహణ కోసం ఒక మేనేజర్ లేదా సి.ఈ.ఓని నియమించుకొని బోర్డులో తీసుకున్న నిర్ణయాలు అమలు చేస్తారని అన్నారు. అదే విదంగా రైతు నుండి సేకరించిన మూలధనం (షేర్ క్యాపిటల్ ) ప్రతి రైతుకు 2 వేల రూపాయాలు అత్యదిక మ్యాచింగ్ గ్రాంట్ రూపంలో ఇవ్వనున్నట్లు తెలిపారు. గరిష్టంగా 15 లక్షలు ఈ క్విటీ గ్రాండ్పొందే అవకాశం ఉందని అన్నారు. గోదాములు, శీతల గిడ్డంగులు ,కలెక్షన్సెంటర్, ప్రోసిసింగ్ యూనిట్స్, కొరకు 35 శాతం నుండి 75 శాతం వరకు ప్రోత్సహకాలు ఇస్తుందని హైరింగ్ సెంటర్లో కూడా సబ్సిడి ఉంది అగ్రి ఇన్ప్రాస్టక్చర్ స్కీం కింద ఒక్కో ఎస్పిఒకు అత్యధికంగా రెండు కోట్ల వరకు పూచీ కత్తులేని రుణం పొందే అవకాశం ఉందని రాబోయే రోజుల్లో వ్యక్తిగతంగా రైతులకు ప్రభుత్వ ప్రోత్సహకాలు ఇచ్చే అవకాశం లేనం దున ఎఫ్పిఓ రైతులు ద్వారా సామూహిక అవసరాలు మరియు మౌలిక సదుపాయాలు కల్పనకు ఉమ్మడిగా ఏర్పాటు చేసుకునేందుకు వీలుంటుందని అన్నారు. రైతులందరు బుచ్చిరెడ్డిపాళెం మండలం ఫార్మర్ ప్రోడ్యూ సర్ కంపెనీ లిమిటెడ్ సంస్థలో భాగస్వాములై వారి ఆదాయాన్ని రెట్టింపు చేసుకోవాలని అన్నారు. ఈకార్య క్రమంలో డైరక్టర్లు ఐ.వెంకటరమణారెడ్డి, జి.రఘురామయ్య, పి శ్రీనివాసులురెడ్డి, సిహెచ్ హరినారాయణ, పి కృష్ణారెడ్డి, బి.వెంకటసుబ్బారెడ్డి, జి పెంచలయ్య, ఏ.సుధామణి, సిఈఒసిహెచ్ పవన్కుమార్, బుచ్చిరెడ్డిపాళెం మండలం రైతులు పాల్గొన్నారు.

## మేనకూరు పరామర్శించిన ఎంపి వేమిరెడ్డి, ఎమ్మెల్యేప్రసన్న



**బుచ్చి నవంబర్ 8 ప్రభాతవార్త** వైసిపినాయకులు మేనకూరు సీతారామిరెడ్డిని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల సీతారామిరెడ్డి సతీమణి శైలజమ్మ మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి సీతారామిరెడ్డిని పరామర్శించారు. శైలజమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈకార్య క్రమంలో విజయా డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నెల్లూరు నగర డిప్యూటి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్,జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, సచివాలయాల టౌన్ కన్వీనర్ మోర్ల మురళీ, బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, టంగుటూరు మల్లికార్జునరెడ్డి కౌన్సిలర్లు కంతా అనంతమ్మ,చీర్ల ప్రసాద్‌యాదవ్, బెల్లం మల్లారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి, ఇన్నమూరి నరసింహరావు, మోర్ల భరత్‌కుమార్ పలువురు వైసిపినాయకులు ఉన్నారు.

## విద్యార్థులకు ఉచిత ట్యూషన్లు



**సీతారామపురం నవంబర్ 8 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని పబ్బులేటిపల్లి,అయ్యవారిపల్లి, సీతారామపురం, నెమళ్ళ దిన్నె,బసినేనిపల్లి గ్రామాలలో ఎంఆర్ఆర్ ట్రస్టు ఆద్వర్యంలో పాఠశాల స్థాయి విద్యార్థులకు గురువారం నుండి ఉచిత ట్యూషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంఆర్ఆర్ ట్రస్టు అధినేత ముడమాలా రమేష్‌రెడ్డి బుధవారం తెలిపారు.త్వరలో తమ ట్రస్టు ఆద్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గంలోని ఎన్నిమిది మండలాలలో కూడా ఎంపిక చేసిన ప్రాంతాలలో ఉచిత ట్యూషన్లు నిర్వహిస్తామని అన్నా రు.ప్రస్తుతం సీతారామపురం మండలంలోని ఎంపిక చేసిన ఐదు ప్రాంతాలలో ఏర్పాటు చేయనున్న ఉచిత ట్యూషన్లను మండలంలోని పాఠశాల స్థాయి విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రైతులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



**సైదాపురం, నవంబర్ 8, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం రైతుల కొరకు ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయశాఖాధికారిణి హైమావతి తెలిపారు. మండల పరిధిలోని లింగసముద్రం గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రాన్ని బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదో సంవత్సరం రెండో విడతగా రైతు భరోసా, పీఎం కిసాన్ పథకం కింద రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.2వేలను రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. సైదాపురం మండలంలో 6740మంది రైతులకు గాను ఒక కోటి 34 లక్షల 80వేల రూపాయలు లబ్ధి పొందడం జరిగిందని తెలిపారు. రబీ సీజన్ ప్రారంభమైనందు వలన పెట్టుబడి సాయం కింద రైతులు ఈ నగదును ఎరువులు, విత్తనాలు కొనుగోలుకు వినియోగించుకుని మంచి దిగుమతులు సాధించాలని రైతులకు సూచించారు.

## ఈనెల 10న జగనన్నకు చెబుదాం కార్యక్రమం

**సైదాపురం, నవంబర్ 8, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ ఆధ్వర్యంలో ఉదయం 10గంటలకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు. కావున ప్రజలు తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఆయన తెలియజేశారు.

## నేడే వలేటివారిపాలెంలో వైసీపీ సమావేశం

**వలేటివారిపాలెం నవంబరు 8, ప్రభాతవార్త** వలేటి వారిపాలెంలో ఈ నెల 9వ తేదీన 'ఈ రాష్ట్రానికి జగనే ముఖ్యమంత్రిగా ఎందుకు కావాలి' అనే అంశంపై సమా వేశం నిర్వహిస్తున్నట్లు వైసీపీ మండల అధ్యక్షుడు పరి టాల వీరాస్వామి,జేసీఎస్ మండల కన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి సూచనల మేరకు జరిగే ఈసమావేశంనకు ఎంపీపీ, జెడ్పీటీసీ,ఎంటీసీలు,సర్పంచ్‌లు, కోఆప్షన్ మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారదులు, వాలంటీర్లు, వైసీపీ సీనియర్ నేతలు, అభిమానులు, కార్యకర్త లు,పా ల్గొనాలని ఆయన కోరారు.సాయంకాలం 3గం॥లకు సమావేశం నిర్వహిస్తున్నట్లు వీరాస్వామి తెలి పారు.సమావేశంలో జగనన్న ప్రవేశపెట్టిన పలు పథకాలు వాటి అమలుతీరుతెన్నులు పై చర్చజరుగుతుందని వారు పేర్కొన్నారు.

## జగనన్న ఇళ్ళ నిర్మాణంలో అంతులేని అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

**కావలి, నవంబరు 8 ప్రభాతవార్త** జగనన్న ఇళ్ళ నిర్మాణంలో జరుగుతున్న అంతులేని అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక నేతలు డిమాండ్ చేశారు. కావలి ముసునూరు లేఅవుట్‌లో చిరుజల్లులకే కూలుతున్న జగనన్న ఇళ్ళను ఈ వేదిక బృందం బుధవారం పరిశీలించింది. జరుగుతున్న ఇళ్ళ నిర్మాణ నాణ్యతను చూసి షాకయ్యారు. కట్టిన ఇళ్లకు క్యూరింగ్ లేకపోవడం, నాసిరకం రాయి, కల్తీ ఇసుక, నాసిరకం సిమెంట్‌తో ఇళ్ళ నిర్మాణాలు జరుగుతున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ కరవది భాస్కర్, టిడిపి నేత జ్యోతి బాబురావు, సిపియం నేత పసుపులేటి పెంచలయ్య, జనసేన నేత పొబ్బ సాయివిఠల్, సిపిఐ నేత బలిజేపల్లి వెంకటేశ్వర్లు, సునీల్, వేణు, నాగార్జునలు మాట్లాడారు. ఈ జగనన్న ఇళ్లు కాదని పిచ్చుకల, కాకుల గూళ్ళని ఎద్దేవ చేశారు. ఇంత నాసిరకంగా నిర్మాణాలు చేస్తున్న ఇళ్లను పేదలకు ఎలా ఇస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. చిరుజల్లులకు కూలిపోతుంటే ఒక మాదిరి గాలివానకు మొత్తం ఇళ్లు నేలమట్టమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నాసిరకపు ఇళ్లలో నివసించబోయే పేదల ప్రాణాల దక్కుతాయా అని ప్రశ్నించారు.పిచ్చుక గూళ్ళు, కాకుల గుళ్ళూ అయినా గట్టిగా వుంటాయేమో కానీ జగనన్న ఇళ్లు మాత్రం పిట్టల గూళ్లు కంటే అన్యాయంగా వున్నాయని ఎద్దేవ చేశారు. ఇళ్లు కాదు ఊర్లు నిర్మిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు ఆచరణలో పేదలకు మృత్యు గృహాలను నిర్మిస్తున్నారని విమర్శించారు. పేదలకు ఇళ్లు నిర్మిస్తున్నామన్న పేరు మీద అంతులేని అవినీతికి తెరతీశారన్నారు. వారి లక్ష్యం పేదలకు ఇళ్లు కాదని ఆ డబ్బును అప్పనంగా దిగమింగడమే అసలు లక్ష్యమని ఈ ఇళ్ల నిర్మాణాన్ని చూస్తే అర్ధమవుతుందన్నారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తన బినామీలతో నాసిరకపు ఇళ్లు కట్టించి పెద్ద మొత్తంలో ప్రజల సొమ్ము లూటీకి తెగబడ్డాడని దుయ్యబట్టారు. ఈ ఇళ్ళ నిర్మాణం చూస్తే పేదల పట్ల ఎంత శ్రద్ధ వుందో అర్ధమవుతుందన్నారు.క్యూరింగ్ పేరుతో బోర్లు వేసినట్లుగా బిల్లులు చేసుకున్నారన్నారు. మరలా క్యూరింగ్ పేరుతో ట్యాంకర్లను తిప్పుతూ బిల్లులు చేసుకున్నారని ఆరోపించారు. ఆ ప్రైవేట్ ట్యాంకర్లకు మున్సిపల్ డ్రైవర్లను వాడుకుంటూ పెద్దఎత్తున బిల్లులు చేసుకున్నారన్నారు. మున్సిపల్ ఖజనాని దోపిడీ దొంగలుగా దోచుకున్నారన్నారు. హౌసింగ్ బోర్డులో ఒక స్థాయి అధికారి కాంట్రాక్టర్ అవతారం ఎత్తి నాసిరకం ఇళ్లు కట్టించి ప్రజల సొమ్మును నీకింత, నాకింత పద్దతిలో పంచుకున్నారన్నారు. జగనన్న ఇళ్ళ లబ్దిదారులు తక్షణమే తమ ఇళ్ళను పరిశీలించి నాణ్యత గురించి ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. కూలుతున్న జగనన్న ఇళ్ల నిర్మాణంపై, నాణ్యతా ప్రమాణాలపై, అవినీతిపై, జగనన్న లేఅవుట్ పేరుతో జరిగిన అక్రమ గ్రావెల్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## బస్సు యాత్ర సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



**కావలి, నవంబరు 8 ప్రభాతవార్త** ఈ నెల 9వ తేది జరిగే సామాజిక సాధికారిక బస్సు యాత్ర సభా వేదిక స్థలం కోసం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి స్థానిక వైసిపి నాయకులతో కలిసి పెండెం సెంటర్, శ్రీ పొట్టి శ్రీరాములు సెంటర్, బిపిఎస్ సెంటర్ ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం వైసిపి నేతలకు తగిన సలహాలు,సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 9వ తేది మధ్యాహ్నం కావలిలో సామాజిక సాధికారిక బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు జనిగర్ల మహేంద్ర యాదవ్, షాహుల్ హమీద్, కుందుర్తి శ్రీనివాసులు, కుందుర్తి కామయ్య తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## గడగడపలో విశేష ఆదరణ



కలువాయి నవంబర్ 8 ప్రభాతవార్త రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో జనాదరణ విశేషం ఆదరణ చూపిస్తున్నారని తిరుపతి జిల్లా వైసిపి అద్యక్షులు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం మండలంలోని దాచూరు గ్రామ సచివాలయ పరిధిలో నిర్వహించారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన రాంకుమార్‌రెడ్డిని జడ్పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి పార్టీ శ్రేణులు ఘనంగా ఆహ్వానించారు. పార్టీ శ్రేణులతో కలిసి రాంకుమార్‌రెడ్డి గడపగడపకు వెళ్ళి లబ్దిదారులు ప్రభుత్వం ద్వారా లబ్ది పొందిన కరపత్రాలను వారికి అందజేశారు. అనంతరం రాంకుమార్‌రెడ్డి మాట్లాడుతు పేదరికం నిర్మూలన సంక్షేమం ద్వారా ప్రతిఒక్కరు అభివృద్ధి కావాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఎన్నోప్రతిష్టాత్మకమైన పథకాలు ప్రవేశపెట్టారని ఆయన తెలిపారు. గడగడపకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుంటు సంబంధిత అధికారుల ద్వారా సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మాకిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి,వైస్ ఎంపిపి పంగా పెంచలనరసారెడ్డి,దుంపా రమాదేవి, పార్టీనాయకులు దుంపా శివారెడ్డి ,హరిరెడ్డి,రామచంద్రారెడ్డి,రమణారెడ్డి,పలుశాఖల అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.










## రాష్ట్ర అభివృద్ధి బాబుతోనే సాధ్యం

**కలువాయి నవంబర్ 8 ప్రభాతవార్త** రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా మళ్లి తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు.మండలంలో బద్వేల్‌లో బుదవారం బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగుదేశంనాయకులు గ్రామంలో ప్రజలకు కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కురుగొండ్ల మాట్లాడుతు రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత అభివృద్ధి శూన్యం అని ఆయన అన్నారు. మళ్లి బాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమౌతుం దని అన్నారు. అంతకుముందు కలువాయిలోని పార్టీ కార్యలయంలో బూత్ ఇన్‌చార్జిలు,యూనిట్ ఇంచార్జి లు,బిఎల్ఎ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ వెరిఫికేషన్ తదితర అంశాలపై పార్టీ రా ష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ పరిశీలకులు జన్ని రమణయ్య పలుసూచనలు చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ మండలాద్యక్షులు గోనుగుంట వెంకటేశ్వర్లునాయుడు క్లస్టర్ ఇంచార్జిలు కిషోర్‌రెడ్డి, జగదల్ నాయు డు,సోమయ్యయాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు సబ్‌ట్రెజరీ కార్యాలయ ప్రారంభం

**వింజమూరు,నవంబర్8,ప్రభాతవార్త :** వింజమూరు తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన ఉప ఖజానా కార్యాలయం గురువారం ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ప్రారంభిస్తారని వైసిపి మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి తెలిపారు. వింజమూరులో నూతనంగా 1.8కోట్ల రూపాయల నిధులతో అధునాతన రీతిలో ఆధునిక వసతులతో బహుళ అంతస్తుల ఉపఖజానా కార్యాలయాన్ని సుందరంగా నిర్మించారన్నారు .కార్యాలయల పనులను సకాలంలో పూర్తి చేయడంతో ప్రస్తుతం ప్రారంభానికి నోచుకుందన్నారు. నిర్మాణ సమయంలో సబ్‌కాంట్రాక్టర్ మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి నాణ్యతా ప్రమాణాలతో నిర్మించారన్నారు. ప్రారంభోత్సవానికి జడ్పీటిసి సభ్యులు, ఎంపిపి, ఎంపిటిసి సభ్యులు, సొసైటీ అధ్యక్షులు, డైరెక్టర్, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు , వైసిపి సోషల్ మీడియా ప్రతినిధులు , నాయకులు, వివిధ విభాల నాయకులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ



**వింజమూరు,నవంబర్8,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ మినీ మహానాడులో విడుదల చేసిన " బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ " కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి నేతలు తీసుకెళ్ళాలని మాజీ ఎమ్మెల్యే బొల్లి నేని రామారావ్ వింజమూరు మండల విస్తృతస్థాయి సమావేశంలో నేతలకు దిశ నిరేశం చేశారు. బుధవారం వింజమూరులోని ఎస్‌వి కన్వెన్షన్ హాల్లో మండల టిడిపి కన్వీనర్ గొంగటి రఘునాధ రెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముందుగా మండలంలోని పంచాయతీల వారీగా నేతలు చేసిన రిజిస్ట్రేషన్ వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని గ్రామ స్థాయి తెదేపా నేతలు సైనికుల్లా ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రతి ఇంటికి 2024 ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత వ్ం అధికారంలోకి రాగానే ఒక్కో కుటుంబం పొందే లబ్ధిని వివరించాలన్నారు. మహాశక్తి, అన్నదాత, యువగళం, పూర్ టు రిచ్, ఇంటికి సురక్షిత నీరు, బిసిలకు రక్షణ చట్టం , తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, దీపం , ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి నుండి నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు ఏటా అన్నదాత ద్వారా ఆర్థికసాయం తదితర పథకాలను ప్రజలకు వివరిస్తూ రిజిస్ట్రేషన్ విజయవంతంగా చేయాలన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం చేసిన అక్రమాలను , దుర్మార్గాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. ప్రతిరోజు అధికారపార్టీ పాంప్లేట్ పత్రిక , ప్రజలకు అబద్ధాలను వడ్డివారించే విధానాలను చేస్తుందన్నారు. అందులోని అబద్ధాలను ప్రజలతో చర్చించాలన్నారు. ఇసుకలో అన్యాయం జరిగిందంటూ బాబుపై మరోకేసును నమోదు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అన్యాయాలు, అక్రమాలు, ప్రజలను హింసించడం, ప్రతిపక్షాలను భయపెట్టడమే చేసు ్తందన్నారు. 2024ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే ఉద్దేశంతో వైసిపి ప్రభుత్వం ఓటుపై కుట్ర పన్నుతుందన్నారు. ఇటీవల ముసాయిదా ఓటరు జాబితా విడుదలైన సందర్భంగా ఓటర్ల లిస్టులో ఓటు అక్రమాలతోపాటు చిత్ర విచిత్రాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. మృతులు, డబుల్ ఎంట్రీలపై ఎన్నికల సంఘాల ఆదేశాలు కూడా పట్టించుకొనకుండా ఓటర్ల జాబితా సవరణ జరిగినట్లు ముసాయిదాను చూస్తే తేటతెల్లమవుతుందన్నారు. టిడిపి నేతల అభ్యంతరాలను కొన్ని చోట్ల అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మండలంలోని నేతలందరూ ప్రభుత్వం విడుదల చేసిన ముసాయిదాను పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు జాగ్రత్త పడాలన్నారు. ఫారం-7దరఖాస్తులపై బూత్‌లెవల్ కన్వీనర్లు జాగృతతో ఉండాలన్నారు. ఓటరు సం బంధం లేని వ్యక్తులు కూడా ఓటును తొలగించే ప్రమాదం ఉందన్నారు. తెదేపా వారిని లక్ష్యంగా చేసుకొని నివాసం లేరనో, వలసలు వెళ్ళారనో , ఈప్రాంతం వారు కాదనో ఓట్లు తొలగించేందుకు కొత్త పన్నాగం పన్నిందన్నారు. అధికారపార్టీ నేతలు ఒక వ్యక్తి 5కంటే ఎక్కువ దరఖాస్తులు చేయరాదని ఉన్నా వైసిపి నేతలు వందల కొలది ఫారాలు అందజేసి తెదేపా ఓట్లు కుప్పలు తెప్పలుగా తొలగించేందుకు ప్రయత్నాలు చేసే అనుమానాలు ఉన్నాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ తమ ఓటును పరిశీలించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఓటరు సర్వీస్ పోర్టర్‌లో ఓటు ఉందో లేదో చూడాలన్నారు. ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందినది ఒకరయితే ఇన్‌చార్జ్‌పేరుతో ప్రభుత్వ భవనాలను విశిష్ట అతిథి పేరును శిలా ఫలకాల్లో వేయించుకుంటూ ప్రారంభించడం , సర్పంచ్‌గా కూడా గెలవలేని వ్యక్తికి ప్రోటోకాల్ పేరుతో పోలీస్ సైర న్‌లతో ఆహ్వానం పలుకడం ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పరిపాలనకు నిదర్శనమన్నారు. 2024 ఎన్నికల్లో ఉదయగిరి కోటపై టిడిపి జెండా ఎగురవేసేలా ప్రతి నాయకుడు ఒక సైనికుడిగా పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వికాస్‌హరికృష్ణ, ఉదయగిరి మార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ దంతులూరి వెంకటేశ్వరరావ్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, తెలుగుయువత మాజీ అధ్యక్షుడు గణపం సుదర్శన్‌రెడ్డి, బిసి సెల్ అధ్యక్షుడు ఓంకారం వేణుగోపాల్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహబూబ్ బాషా, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంగయ్య, యూనిట్ ఇన్‌చార్జ్ కొండపల్లి వెంకటేశ్వర్లు, పాములపాటి మాల్యాద్రి , గురజాల వాసునాయుడు, సీనియర్ నాయకులు యారవ కృష్ణయ్య.,ఎంఎస్‌నాయుడు, మాజీ ఎస్సీసెల్ అధ్యక్షుడు పెద్దేటి చెన్నయ్య, ఐటిడిపి ఇన్‌చార్జ్ ఆరికొండ శ్రీనివాసులు, టిడిపి యూత్ జిల్లా కార్యదర్శి పెద్దన్న , కూనల వెంకటేశ్వర్లు నాయుడు, చెన్నుపాటి ప్రసాద్, చావా మహేంద్ర, గురజాల వాసునాయుడు, అబ్బయ్య నాయుడు, ఎరుకలనాయుడు, మండాది రాఘవ రెడ్డి, చెరుకూరు వెంకటేశ్వర్లు , జయన్న , వేణు , ఏలూరు గురవయ్యనాయుడు, పెరుమాళ్ళు , రవికుమార్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అరాచక పాలనకు స్వస్తి పలుకుదాం

**నెల్లూరు నవంబర్ 8, ప్రభాతవార్త-వైద్యం** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అరాచక పాలనకు స్వస్తి పలికి, తెలుగుదేశం పార్టీకి స్వాగతం పలకాలని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని ట్రంక్ రోడ్డులో లస్సీ సెంటర్లో బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో నారాయణ పాల్గొని పలు దుకాణాల యజమానులతో రానున్న ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ టీడీపీ మేనిఫెస్టోలో ఇచ్చిన పథకాలను ఖచ్చితంగా చంద్రబాబు అమలు చేస్తారన్నారు. నేను చేసిన అభివృద్ధి చూసే ప్రజలు ఈసారి మీరే గెలు స్తారని, మాకు మీకే వేస్తామని అంటున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం బాగుపడు తుం దన్నారు. ప్రజలు రోగాలతో బాధపడుతుంటే వైసీపీ ప్రచార ఆర్భా టాలకే పరిమితమైందని ఆయన విమర్శిం చారు. 2024లో టీడీపీ అఖండ మెజార్టీతో గెలస్తుందని నారాయణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ విజేతరెడ్డి, పిట్టి సత్యనాగేశ్వరరావు, అరవ కిషోర్, తాళ్ళపాక అనూరాధ, షేక్ కరిముల్లా, నగర అధ్యక్షుడు మామి డాల మధు, మహేంద్రరెడ్డి అలియాస్ చిన్నబ్బయ్య, కప్పిర రేవతి, కొమారి విజయమ్మ, నన్నేసాహెబ్, హరికృష్ణ, ఏడుకొండలు, కువ్వారపు బాలాజీ, మీదురి ప్రశాంత్, బ్రహ్మంగుప్త తదితరులు పాల్గొన్నారు.

